31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 01 మే 2026 పేజీలు : 8

# ఘనంగా శ్రీ గోపాలుని వసంతోత్సవం



**చురకలు విలేఖరి,జగిత్యాల, ఏప్రిల్ 30 :** జగిత్యాల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదన వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక పర్యవేక్షణలో శ్రీ వేణుగోపాలుని వసంతోవం కన్నుల పండువగా సాగింది.వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య వివిధ రకాల పండ్ల రసాలతో స్వామి వారికి అభిషేకం గావించారు.ఉదయం నవగ్రహ పూజాహోవనం నిర్వహించారు .అనంతరం అన్నదానం చేశారు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ మంత్రి,బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమం లో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, నంబి రాం గోపాలచార్య, సత్యనారాయణ చార్య, నంబి నృసింహ చార్య, నంబి మధు స్వామి, నంబి వాసుదేవ్ చార్య, జిడిగే శ్రీనివాస్, పాంపట్టి రవీందర్, చకినాల సావిత్రమ్మ, రేపల్లె హరికృష్ణ, భానుక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీగా పదోన్నతి పొందిన పెద్దన్న కుమార్‌కు పలువురి అభినందన



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 30 :** పోలీసుశాఖలో సిఐగా పని చేస్తున్న పెద్దన్న కుమార్ నాయక్ ఏసీపీగా పదోన్నతి పొందారు. ప్రారంభంలో ఆయన ఎస్ఐగా వీణవంకలో పనిచేశారు. అలాగే కరీంనగర్ జిల్లా కేంద్రాల్లోనూ ఎస్సైగా సీఐగా పనిచేశారు. ఎలాంటి రీమార్క్ లేకుండా ఆయన అన్ని చోట్ల విధులు నిర్వహించారు.అలాగే సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు అన్న పేరు ఉంది. పెద్దన్న కుమార్ నాయక్ తన వద్దకు వచ్చే నిరుపేదలకు సహాయం చేస్తారనే పేరుంది.అలాగే అనేక క్రిటికల్ కేసులను ఆయన పరిశోధించారు.కీలకమైన కేసుల్లో నిందితులను పట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. పోలీసు శాఖలో ప్రతిభతో విధులు నిర్వహిస్తున్న అధికారులలో పెద్దన్న కుమార్ ఒకరు. ఆయనకు ఏసీపిగా/డిఎస్పీగా పదోన్నతి రావడం పట్ల హుజురాబాద్ పాత్రికేయులు కోరెం సుధాకర్ రెడ్డి,గడ్డం రాజిరెడ్డి, మామిడి రవీందర్,సురేష్ బాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు ,కామని రవీందర్,మండల యాదగిరి,అల్లి నరేందర్,కేసిరెడ్డి నరసింహారెడ్డి, తిరునగరి ఆంజనేయస్వామి తదితరులు అభినందిస్తూ హర్ష వ్యక్తం చేశాను.

## కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని

- ◆వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికే మరో కుట్ర
- ◆148 మీటర్ల ఎత్తుతో తుమ్మడిశెట్టి పనులను ప్రారంభించాలి
- ◆మేడిగడ్డ పున్న నిర్మాణం పై ప్రభుత్వ దృష్టి సారించాలి
- ◆మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాని కార్యదర్శి టి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 30 :** కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని అని, సీఎం రేవంత్ రెడ్డి వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికే మరో కుట్ర తెరమీదకి తీసుకు వస్తున్నారని, 148 మీటర్ల ఎత్తుతో తుమ్మడిశెట్టి పనులను ప్రారంభించాలని, మేడిగడ్డ పునఃనిర్మాణం పై ప్రభుత్వ దృష్టి సారించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాని కార్యదర్శి టి.జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 148 మీటర్ల ఎత్తుతో తుమ్మడి హేట్టి వద్ద బ్యారేజ్ నిర్మించడానికి మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుందని, సీఎం రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి 150 మీటర్ల ఎత్తు అంశాన్ని తెరమీదికి తీసుకవచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎన్డీఏ ప్రభుత్వంతో ఉన్న సత్సంబంధాలతో ఎమ్మెల్సీల నియామకాన్ని పూర్తి చేసుకున్నారని, ఎన్డిఏ ప్రభుత్వంతో ఉన్న సత్సంబంధాలతో తుమ్మడిహెట్టి బ్యారేజీ ఎత్తును 150 మీటర్లకు పెంచడానికి కృషి చేయాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఫోర్త్ సిటీ నిర్మాణం పై ఉన్న శ్రద్ధ ప్రాణహిత నది జలాల వినియోగంపై లేదని, మేడిగడ్డ మరమ్మత్తులకు ఎల్.ఎన్.టి సంస్థ సిద్ధంగా ఉన్న ప్రభుత్వం చర్యలు చేపట్టకుండా, మాజీ సీఎం కేసీఆర్ ను దోషిగా నిలబెట్టేందుకు చూస్తుందని విమర్శించారు. మేడిగడ్డ మరమ్మత్తులు చేపడితే కేసిఆర్ కు మంచి పేరు వస్తుందని మరమ్మత్తులు చేపట్టడం లేదన్నారు. ఎలినో ప్రభావంతో కరువు వస్తే సీఎం రేవంత్ రెడ్డి దోషిగా నిలబడుతారని, అధికార పార్టీ నిర్దిష్టమైన కార్యచరణతో, నిర్మాణాత్మకంగా పనిచేయాలని హితవు పలికారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు వస్తే సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించవలసి వస్తుందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ దూరదృష్టితో కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని, ఎస్సారెస్పీ రివర్స్ పంపింగ్ ఎవరు ఊహించలేదని, రాష్ట్ర ప్రజలకు సాగు, తాగునీరు అందించాలనే ఉద్దేశంతోనే నాడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కుమ్మడేటి వద్ద బ్యారేజ్ పనులను ప్రారంభించాలని, మేడిగడ్డ పునర్నిర్మాణంపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, నాయకులు ఆయిల్నేని సాగర్ రావు, గాజుల రాజేందర్, శీలం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ రద్దు చేయండి

- ◆మంత్రులను కలిసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- ◆మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను కలిసిన ఎమ్మెల్యే





**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 30 :** హుజురాబాద్ మండలంలోని శిరీష పల్లి శివారులో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ కం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటును ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజల ఆకాంక్షల మేరకు రద్దు చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన హైదరాబాదులో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను కలిశారు. డంపింగ్ యార్డ్ అంశంపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను సమగ్రంగా వివరించారు. ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, జీవన ప్రమాణాలపై

2లో

### బీఆర్ఎస్ మంచి చేస్తే...

## మున్సిపల్ ఎన్నికల్లో ఎందుకు గెలవలేదు

- ◆ఏనాడు అధికార దుర్వినియోగం చేయలేదు
- ◆ప్రజల అనుమతి మేరకే స్థలాలు సేకరిస్తున్నాం
- ◆రెండు ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారు
- ◆జిల్లా గ్రంధాలయ చైర్మన్ సంఘనభట్ల దినేష్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 30 :** గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మీరు ప్రజలకు మంచి చేసి ఉంటే ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డులకు ఏ ఒక్క స్థానాన్ని ఎందుకు గెలవలేదో బి ఆర్ ఎస్ నాయకులు చెప్పాలని జిల్లా గ్రంధాలయ చైర్మన్ సంఘబట్ల దినేష్ ఆరోపించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల రాజు, జైన సింగిల్ విండో చైర్మన్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ధర్మపురి ఆలయ అభివృద్ధి కోసం తీసుకుంటున్న భూములు ప్రజల ఇష్టంతోనే స్వీకరిస్తున్నామని ఆనాడు అధికారం ఉందని వందల ఎకరాల భూములు బ్లాక్ లిస్టుల పెట్టి ప్రజలను బెదిరింపులకు పాల్పడ్డది మీరు కాదన్నారు.మా నాయకుడు ఏనాడు

2లో

## మెట్‌పల్లికి నూతన జడ్జిగా వి. మాధవి బాధ్యతల స్వీకరణ



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 30 :** కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి కోర్టుకు నూతన జూనియర్ సివిల్ జడ్జిగా వి. మాధవి బాధ్యతలు స్వీకరించారు సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న నారం అరుణ్ కుమార్ ఆమనగల్లుకు బదిలీ కాగా ఖమ్మం జిల్లా మూడవ అదనపు కోర్టు మెజిస్ట్రేట్‌గా పనిచేస్తున్న మాధవి మెట్‌పల్లి కోర్టుకు బదిలీపై వచ్చారు గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి ఆమెకు మొక్క అందించి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్ క్రీడా కార్యదర్శి నీరటి రమణ జూనియర్ ఈసీ మెంబర్ మాలేపు సంధ్యారాణి న్యాయవాదులు కోటగిరి వెంకట స్వామి చైతన్య సత్యనారాయణ మన్నె గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ సురేష్‌బాబుకు ఘన సన్మానం



**చురకలు విలేఖరి,మెట్పల్లి ఏప్రిల్ 30 :** మెట్‌పల్లి సర్కిల్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌బాబును జగిత్యాల జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎశమేని గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఏఐటీయూసీ నాయకుడు ఎండి ఉస్మాన్‌తో పాటు హమాలి సంఘం నాయకులు కాశీపాక శంకర్, జి సంతోష్,పెయింటింగ్ సంఘం ఉపాధ్యక్షులు కాతా వినయ్, ఓడల రాకేష్‌లు పాల్గొన్నారు.నూతన బాధ్యతలు స్వీకరించిన సీఐ సురేష్‌బాబు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో విజయవంతం కావాలని నాయకులు ఆకాంక్షించారు.

## డంపింగ్ యార్డ్ రద్దు చేయండి





**మొదటి పేజీ తరువాయి...**ప్రత్యక్ష ప్రభావం చూపే అంశమని, దీని నిర్మాణంతో హుజురాబాద్ భవిష్యత్తు దెబ్బతింటుందని, వరంగల్ కరీంనగర్ పూర్వ జిల్లాల మున్సిపాలిటీల నుండి చెత్తను ఇక్కడికి తీసుకురావడం దారుణమని, గ్రామాలు, పట్టణాలకు సమీపంలో చెత్త నిల్వ చేయడం వల్ల దుర్వాసన, కాలుష్యం పెరుగుతుందని, భూగర్భ జలాలు కలుషితం కావడం వల్ల తాగునీటి సమస్యలు తలెత్తుతాయని ఆయన మంత్రులకు వివరించారు. దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని పిల్లలు, వృద్ధులు, గర్భిణీల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతుందని, పరిసర ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు పడిపోవడం, భూముల విలువ పెద్ద ఎత్తున పడిపోతుందని ఆపేదల వ్యక్తం చేశారు. హుజురాబాద్ ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబిస్తూ డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని మంత్రులను కోరారు. హుజురాబాద్ ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించి వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన తాను ఎప్పుడూ ముందుండి పోరాడుతానని ఆయన స్పష్టం చేశారు. గత 40 రోజులుగా జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షలను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా బంద్ విజయవంతమైన విషయాన్ని, తన ఒకరోజు దీక్షను, పాదయాత్రను కూడా మంత్రులకు వివరించారు.

# బీఆర్ఎస్ మంచి చేస్తే మున్సిపల్ ఎన్నికల్లో ఎందుకు గెలవలేదు

**మొదటి పేజీ తరువాయి...**అధికార దుర్వినియోగం నేర్పించలేదని గతంలో మీరు చాలా సందర్భాల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ హయంలో రోడ్ల వెడల్పు పేరిట ప్రజలను మీరు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారని ప్రజలు అవి గుర్తుంచుకొని మీకు ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. మీరు చేసిన రోడ్డు వెడల్పుల్లో స్థలాలు కోల్పోయిన ఏ ఒక్క లబ్ధిదారునికు ప్రభుత్వ నుండి ఏమైనా సహాయం అందించారా తెలుపాలన్నారు. కేవలం మీ కొంతమంది కార్యకర్తలకు లబ్ధి చేకూర్చి చేతులు దులుపుకున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ఎన్నడు లేని విధంగా అవినీతి జరిగిందని ఆరోపించారు. గుడిలో ఏం జరిగిందో ఆలయ అధికారులను అడిగితే తెలుస్తుందని ఆలయ అధికారులే గత ప్రభుత్వ పనితీరుకు కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు తేడా వివరిస్తారని పేర్కొన్నారు. చాగంటి కోటేశ్వరరావు ధర్మపురికి వస్తే ధర్మపురి ప్రాశస్తం మహత్యం దేశ నలుమూలల తెలిసి ధర్మపురికి భక్తులు వస్తారని ధర్మపురి అభివృద్ధి చెందుతూనే ఉంది అనే సదుద్దేశంతో మా మంత్రి లక్ష్మణ్ కుమార్ తానే స్వయంగా చాగంటి కోటేశ్వరరావు వద్దకు వెళ్లి ఆహ్వానించి ప్రవచనాల కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఒకసారి గోదావరిని చూస్తే మేము చేసిన అభివృద్ధి ఏ విధంగా ఉందో తెలుస్తుందని ప్రముఖ బీచ్ లను తలచే విధంగా అంత శుభ్రంగా గోదావరి నది ఉందన్నారు.

**అవినీతికి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్....**

మండల ఉపాధ్యక్షుడు వేముల రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్లతో అప్పులతో కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పగిస్తే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ 876 రోజుల పాలన లో దాదాపు ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించిన నాయకుడు మా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అని పేర్కొన్నారు రెండున్నర సంవత్సరాల రోజులు పాలన లో ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అని పేర్కొన్నారు. ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడం కోసం నిత్యం కృషి చేస్తున్నారని మంత్రి ని ఆయనపై ఏకవచనంతో మాట్లాడితే సహించేది లేదన్నారు. ధర్మపురిలో నైట్ కాలేజ్ పునః ప్రారంభం చేసి డిగ్రీ కళాశాలకు ఏర్పాటుచేసి నేడు అడ్మిషన్లు స్వీకరిస్తున్నామని 200 కోట్లతో నేరెళ్లలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి పనులు జరుగుతున్నాయని పట్టణంలో 15 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు పూర్తయ్యాయని 22 కోట్లతో అమృత్ స్కీం ద్వారా పట్టణంలో పైప్ లైన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. అదే విధంగా 11కెవి విద్యుత్ సమస్యతో బాధపడుతున్న ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నాలుగు కోట్ల వ్యయంతో 11 కేవీ విద్యుత్ తీగల తొలగించే విధంగా మా మంత్రి లక్ష్మణ్ కుమార్ చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు.మేము చేస్తున్న అభివృద్ధి పనిని జీర్ణించుకోలేక మాకు వస్తున్న మంచి పేరును తట్టుకోలేక మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ హయాంలో పార్కింగ్ టెండర్ల లో మున్సిపల్ కి ఎగ్గొట్టిన వారి పత్రాలను మాయం చేసింది ఎవరు అని వారికి అండగా నిలిచింది ఎవరని ఆయన ప్రశ్నించారు. మా నాయకుడు ప్రతిపక్షంలో ఉండి ప్రజల సమస్యల కోసం పోరాడి ప్రజలకు అండగా నిలిచాడని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన మీ నాయకుడు కొప్పుల ఈశ్వర్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మళ్ళీ ఇప్పుడు డీలిమిటేషన్ కాదనే ఉద్దేశంతో మళ్లీ మెల్లగా ప్రజలకు దగ్గర ప్రయత్నం చేస్తున్నారని ఇన్ని రోజులు ప్రజా సమస్యలపై ఎందుకు ప్రశ్నించలేదని ఆరోపించారు. ప్రజల్లో మీకు మంచి పేరు లేదనే ఉద్దేశంతో ఎన్నికల సమయంలో కేవలం ప్రజలకు దగ్గర అయ్యేందుకు హడావిడిగా ప్రొసీడింగ్లు మంజూరు చేసి అట్టి పనులకు నిధులు కేటాయించలేదని ఆ పనులన్నీ మా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పనులు ఒక్కొక్కటిగా పూర్తి చేసి వారికి ఒక్కొక్కరిగా బిల్లులు చెల్లిస్తున్నారని తెలిపారు. మీరు నియోజకవర్గంలో పూర్తి చేసింది ఒక ఎమ్మెల్యే కార్యాలయం మాత్రమే మిగతావన్నీ ప్రారంభించి వదిలేసినవి అన్నారు. 32 గదులు నిర్మాణం పూర్తయితే దానిని పూర్తిగా మంత్రి లక్ష్మణ్ కుమార్ కాంట్రాక్టర్ కు డబ్బులు చెల్లించారని తెలిపారు. కేవలం డబ్బులు మిగిల్చడం కోసమే కూడ లిలలో సుందరీకరణ చేసి పనులు చేసినట్లు చేతులు దులుపుకున్నారని సుందరీకరణతో ప్రజలకు ఎటువంటి లాభం లేదని మీరు చేసిన సుందరీకరణ పనుల వల్ల అంబేద్కర్ తెనుగువాడ కూడలి ఇతర కూడలిలో ప్రమాదాలు అనేకం జరిగాయని పేర్కొన్నారు.

**శ్రీకాంత్ రెడ్డి ఎంపీటీసీగా గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా....**

మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ధర్మపురి మండలంలో ఏదైనా ఒక గ్రామంలో ఎంపీటీసీగా లేదా ఒక ప్రజాప్రతినిధిగా గెలిపి గెలిచి చూపించాలని ఆయన గెలిస్తే నేను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటున్నాను తీసుకుంటానని జైన సింగల్ విండో మాజీ చైర్మన్ సౌళ్ల నరేష్ శ్రీకాంత్ రెడ్డికి సవాల్ చేశారు.శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి కేవలం సోషల్ మీడియా నాయకుడు అని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆయనను చైర్మన్ గా ప్రకటించడంతో ధర్మపురి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఓటమి చెందిందని చైర్మన్ గా ప్రకటించకుంటే కనీసం ఒకటి రెండు సీట్లు అయినా గెలిచేదని పేర్కొన్నారు. గతంలో వడ్ల కొనుగోలు కేంద్రంలో అనేక అవినీతి పాల్పడిన శ్రీకాంత్ రెడ్డి నేడు అవినీతి గురించి మాట్లాడడం సిగ్గుచేటని ధర్మపురి సహకార సంఘం కోసం కొనుగోలు చేసిన భూమిలో 13 గుంటల భూమి ఏమైందని ఎక్కడికి వెళ్ళింది అని ప్రశ్నించారు. అదేవిధంగా జగిత్యాలలో సహకార సంఘానికి చెందిన గుంట భూమిని ఎవరి లాభం కోసం వదిలిపెట్టారని వారి నుండి ఎంత తీసుకున్నారని ప్రశ్నించారు. అవినీతి ఆరోపణ చేస్తున్న శ్రీకాంత్ రెడ్డి ప్రజల వద్దకు రైతుల వద్దకు వచ్చి నా అవినీతిని రుజువు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఆలయ మాజీ చైర్మన్ జక్కు రవీందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కౌన్సిలర్ చిపిరిశెట్టి రాజేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగా నర్సింహులు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కాసారపు బాలగౌడ్, కౌన్సిలర్లు కొమురెల్లి పవన్, ఓజ్జల లక్ష్మణ్ నాయకులు సింహరాజు ప్రసాద్, ఆశెట్టి శ్రీనివాస్, గాజు సాగర్, రాపర్తి సాయి, నేదునూరి శ్రీధర్ అప్పం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సమస్యల పరిష్కారానికి వినతిపత్రం




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 30 :** ఎల్లారెడ్డిపేట మండలం యాదవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ మండల డిప్యూటీ తాసిల్దార్ వేణుకు మండల యాదవ సంఘం అధ్యక్షులు మందాటి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు గత ప్రభుత్వాల హయాంలోనే యాదవులకు జీవో నెంబర్ 559 ప్రకారం గ్రామంలో గొర్లు మేకలు పెంచుకుంటున్న యాదవులకు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు ఇవ్వడం లేదని మల్లేష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా గీత చేనేత వృత్తి కార్మికులకు 50 సంవత్సరాలు నిండగానే అందించే పెన్షన్ రకంగా 50 సంవత్సరాలు నిండిన యాదవులకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని వారు కోరారు. అదేవిధంగా సిరిసిల్ల కామరెడ్డి ప్రధాన రహదారి ఆనుకొని యాదవులకు కేటాయించిన భూమిని అందులో భవన నిర్మాణం చేయడం జరిగిందని దానిని తిరిగి యాదవులకు అప్పగించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒగ్గు బాలరాజు యాదవ్ మందాటి లక్ష్మణ్ యాదవ్ పెద్దవేని భాస్కర్ యాదవ్, నెత్తిట్ల సురేష్ యాదవ్, మానుక సురేష్ యాదవ్, గంతుల సతీష్ యాదవ్ మందాటి రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ తీగలు తగిలి దగ్ధం అయిన వరి గడ్డి

### -రాచర్ల బొప్పాపూర్‌లో తప్పిన పెను ప్రమాదం



**చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 30 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామ శివారులో ట్రాక్టర్ పై వరిగడ్డి కట్టలు తరలిస్తుండగా విద్యుత్ తీగలు తగిలి వరిగడ్డిదగ్ధం అయింది. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వరి గడ్డి కట్టలను ట్రాక్టర్ పై నుండి క్రిందికి పడవేశారు.నీళ్లతో మంటలను ఆర్పి వేశారు.దీంతో పెను ప్రమాదం తప్పింది.ఈ ప్రమాదంలో సుమారు 30 వేల వరకు ఆస్తి నష్టం వాటినట్లు సమాచారం.



### స్వలాభాల కోసమే కేంద్రీయ విద్యాలయానికి

# స్థలం కేటాయించడం లేదా...?

**-ఎమ్మెల్యే సంజయ్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారు**

**-మే 15 లోపు స్థలం కేటాయించకుంటే నిరాహార దీక్ష చేస్తాం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 30 :** స్వలాభాల కోసమే కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించడం లేదా అని,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని, మే 15 లోపు స్థలం కేటాయించకుంటే నిరాహార దీక్ష చేస్తామని బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి అన్నారు. గురువారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైనవిద్య అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేస్తే స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ విద్యాలయానికి స్థలం కేటాయించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నార న్నారు. జగిత్యాల ప్రాంత నిరుపేద విద్యార్థులకు నాణ్యమైనవిద్య అందించా లనే ఉద్దేశంతో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అడిగిన వెంటనే కేంద్ర ప్రభుత్వంతో కేంద్రీయ విద్యాల యాన్ని జగిత్యాలకు మంజూరు చేయించారని, ఇక్కడి నాయకుల చేతకానితనంతో ఇప్పటివరకు స్థలం కేటాయించలేదని,జగిత్యాలతో పాటు వనపర్తికి కూడా కేంద్రీయ విద్యాలయం మంజూరైందని,వనపర్తిలో స్థలం కేటాయించడంతో వచ్చే ఏడాది తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, మెట్ పల్లి, రాయికల్,ధర్మపురి ప్రాంతాల విద్యార్థులకు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో మెరుగైన విద్య అందే అవకాశం ఉందన్నారు.జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ విషయంలో స్పందించి సమీక్ష సమావేశం నిర్వహించి కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అభివృద్ధి కోసం పార్టీలు మారిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటా యించడంలో ఎందుకు చిత్తశుద్ధి చూపడంలేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం , జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ లు స్పందించి జగిత్యాల కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించాలని, లేని పక్షంలో మే రెండోవారం వరకు వేచి చూసి మే 15న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి నిరాహారదీక్ష చేపడతామన్నారు.ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఆముద రాజు,పట్టణ బిజెపి కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు.

# హిందువులు ఐక్యమైతే దేశం శక్తివంతమైతుంది

**-వేములకుర్తిలో హిందు సమ్మేళనంలో అభయ హిందూ సేన ఫౌండర్ భగవద్గీత ప్రచారకులు రాధ మనోహర్ దాస్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (30) :** హిందువులు ఐక్యమైతే దేశం శక్తివంతమైతుందని అభయ హిందూ సేన ఫౌండర్ భగవద్గీత ప్రచారకులు రాధ మనోహర్ దాస్ అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో రామాలయం ప్రాంగణం వద్ద హిందూ సమ్మేళనం జరిగింది. అభయ హిందూ సేన ఫౌండర్ భగవద్గీత ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధ మనోహర్ దాస్,ముఖ్య వక్త ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు మచ్చ జోష్న శశిధర్, ప్రధానవక్త గ్రామీణ వికాస్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జిన్నా సత్యనారాయణ రెడ్డి లు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు పాల్గొన్నారు.కార్యక్రమంలో బాగంగా గోవుకు,దుడకు అర్చకులు అరుణ్ కుమార్ శర్మ అద్వర్యం పుజ జరిగింది. అనతరం అతిథుల స్వాగతం,జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం,సభా వేదిక పైకి అతిధుల ఆహ్వానం లో బాగంగా మచ్చ జోష్న,జిన్న సత్యనారాయణ రెడ్డి కుంటుబ విలువలు,హిందులలో కుల బేదాలను మరిచి హిందూ వలందరు ఐక్యం గా జివించాలన్నారు.నిత్యజివితం లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి క్యాన్సర్ నుండి రక్షింపబడాలన్నారు.ఈ సందర్భంగా భగవద్గీత ప్రచారకులు రాధ మనోహర్ దాస్ మాట్లాడుతూ దేశానికి ఆత్మ హిందూ ధర్మం హిందూ సంస్కృతి,హిందూ సమాజం కొరకు హిందువులందరూ ఐక్యంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ హిందూ సమ్మేళన కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ మన హిందూ ధర్మాన్ని కాపాడుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్లలని, హిందువులందరినీ ఐక్యంగా ఉండాలన్నదే లక్ష్యంగా ముందుకు సాగాలని,హిందూ సమాజాన్ని నేటి సమాజానికి యువత చెడు మార్గంలో వెళ్లకుండా హిందూ సమాజాన్ని కాపాడుకునేందుకు మన ముందున్న సవాలనే ఎదుర్కొంటూ హిందూ దేశంగా గర్వంగా చెప్పుకునేందుకు ముందుకు సాగాలని పేర్కొన్నారు. హిందూ సమ్మేలనం లో న్యువిజన్ స్కూల్ అధ్వర్యంలో చిన్నరులు అధ్యత్మిక సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.సమ్మెల సమితి అధ్వర్యం లో అతిథులను శాలువలతో పులామాలతో సత్కరించారు.అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో హిందు సమ్మేళనం సమితి అధ్యక్షుడు కోటగిరి అశోక్, సర్పంచ్ తరి రామనుజం, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య,జిల్లా కార్యవాహ గోల్కొండ నాగరాజు, హిందూ సమ్మెలన సమితి సభ్యులు అకు రాజేంధర్,రెడ్డవేన అజయ్,గుమ్మల తిరుపతి,కోటగిరి రమేష్,పుప్పాల వెంకటేష్,కోబ్బజి లక్ష్మి నర్సయ్య, అరె రమేష్, న్యావనంది నవిన్, కోంపెల్లి రాజం ,బస వెంపల్లి మల్లేశ్,అందుగుల నాగేశ్, యువజన సంఘల సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 30 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేటలో నమస్తే తెలంగాణ పాత్రికేయులు పులి లక్ష్మన్ తండ్రి పులి రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తన అనుచరులతో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాత్రికేయులు పులి లక్ష్మన్ కు మనోధైర్యం కల్పించారు. అనంతరం రాజక్కపల్లె గ్రామంలో విద్యుత్ ప్రమాదంతో మరణించిన కుశనపల్లి శ్రీనివాస్ కుటుంబాన్ని కలిసి పరామర్శించి నిరుపేద కుటుంబం కావడంతో 10 వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ

## పనులు పరిశీలించిన ఎంపిడిఓ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని అమ్మక పేట గ్రామంలో జరుగుతున్న మహత్మగాంది జాతీయ గ్రామిణ ఉపాధి హామీ పనులను గురువారం ఇబ్రహింపట్నం ఎంపీడీవో సిహెచ్ గణేష్ పరిశీలించారు.ఈ సందర్భంగా కూలీలతో ఎంపిడిఓ మాట్లాడుతూ పనులను నాణ్యతతో నిర్వహించాలని, కూలీలందరికీ ఓఆర్ ఎస్,మెడికల్ కిట్స్ నిత్యం అందుబాటులో ఉండేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్,పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించారు,ఎండ తీవ్రత నుండి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో కూలీలు హాజరై పనులను వేగవంతం చేయాలన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే పనులు సక్రమంగా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నరేందర్,పంచాయతీ కార్యదర్శి సరిత తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,ఏప్రిల్ 30 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లి లో ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందిన కుశనపెల్లి శ్రీనివాస్ కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోరాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచన మేరకు గురువారం మృతుని కుటుంబానికి 10 వేల నగదు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. విద్యుత్ శాఖ ద్వారా, కార్మిక శాఖ ద్వారా మృతుని కుటుంబానికి అందాల్సిన ఆర్థిక సహాయం త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డీ లు కోరారు.కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ భరోసాకల్పించారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, సర్పంచ్ దొరిశెట్టి మల్లేశం,పాత గూడూర్ సర్పంచ్ కొంగల జగదీశ్వర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గోళ్ల తిరుపతి,గూడ రాంరెడ్డి,ఉప సర్పంచ్ మర్రిపోచయ్య, నాయకులు గుండాటి సందీప్ రెడ్డి, బందెల ఉదయ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంతో మొక్కజొన్న చేను దగ్ధం



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఏప్రిల్ 30 :** మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన కలుసాని రాజన్న మొక్కజొన్న చేను ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై చేను పూర్తిగా కాలిపోయింది. బాదితుడు తెలిపిన వివరాల ప్రకారం.. రేగుంట గ్రామానికి చెందిన కలుసాని రాజన్న తనకున్న భూమిలో ఎకరం మొక్కజొన్న పంటను సాగు చేసాడు. ఈ క్రమంలో పంటకోతకు వచ్చే సమయంలో అగ్నిప్రమాదంతో చేను పూర్తిగా దగ్ధమైందని ఆవేధన వ్యక్తం చేసాడు. సుమారు లక్ష వరకు పంట నష్టం జరిగినట్లు తెలుస్తోంది. సంబంధిత అధికారులు ప్రభుత్వం స్పందించి రైతుకు పంట నష్ట పరిహారం అందజేయాలని గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజాప్రతినిదులు కోరుతున్నారు.

# అయ్యో రామా... సిలిండర్ డ్రామా

**-అక్కడ యుద్ధం... ఇక్కడ పండుగ**
**-కోరుట్లలో సిలిండర్ గోల్‌మాల్**
**-శ్రీరామ ఇండేన్ డిస్ట్రిబ్యూటర్ లీలలు**
**-వినియోగదారులకు తప్పని తిప్పలు**




**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఏప్రిల్,30 :** కోరుట్లలో గ్యాస్ కష్టాలు అన్నీ ఇన్నీ కావు.సిలిండర్ బండ గుదిబండలా మారిందని వినియోగ దారులు వాపోతున్నారు.అక్కడెక్కడో జరుగుతున్న యుద్ధం కారణంగా మాకు ఇక్కడ ఇన్నీ కష్టాలా అని కంటనీరు పెడుతున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. పెట్రో డిజీల్ ఎల్పీజీ ఉత్పత్తులకు సంబంధించి వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతుంటే... ఏజెన్సీ ల తీరు మాత్రం భిన్నంగా ఉంది. సిలిండర్ల కొరత ఉందంటూ వినియోగ దారులను ఏజెన్సీలు ముప్పుతిప్పలు పెడుతున్న సంఘటనలు కొకొల్లలు. కోరుట్లలోని శ్రీరామ ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వినియోగదారుల కష్టాలు మామూలుగా లేవు.సిలిండర్ బుక్ చేసుకుని రోజులు గడుస్తున్నా... డెలివరీ రాక సతమతమవుతున్నారు. గోదాం ఏరియాలోని ఆఫీసుతో పాటు కల్లూర్ రోడ్డులోని గోడౌన్ చుట్టూ చక్కర్లు కొడుతున్నారు.రేపు మాపు అంటూ కాలయాపన చేస్తూ తమ సహనానికి పరీక్ష పెడుతున్నారని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. మండుటెండలో సిలిండర్ కోసం పడరాని పాట్లు పడుతున్నామని వాపోతున్నారు.గంటలకొద్దీ పడిగాపులు పడుతూ... పనంతా పాడు చేసుకుని సిలిండర్ కోసం పరుగులు పెట్టాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇంటింటికీ సిలిండర్ డెలివరీ విషయంలో కూడా శ్రీరామ ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేది వినియోగదారులు చెబుతున్న మాట.కస్టమర్లు సిలిండర్ బుక్ చేసి డెలివరీ కావాలంటే రోజుల కొద్దీ సమయం తీసుకుంటున్నారు.అదే ఏజెన్సీ నిర్వాహకులు మాత్రం కొంత మంది కస్టమర్ల పేరు మీద పొద్దున బుక్ చేసి మధ్యాహ్నం ఓటీపీ జనరేట్ చేసుకుని సాయంత్రానికల్లా సిలిండర్ మాయం చేసేలా నయా దందాకు తెరలేపారనే చర్చ జోరందుకుంది. అదలావుంటే కొంతమంది వినియోగ దారుల ప్రమేయం లేకుండానే సిలిండర్లు బుక్ అవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.శ్రీరామ డిస్ట్రిబ్యూటర్ సిబ్బంది తమ చేతివాటం చూపిస్తూ...బహిరంగ మార్కెట్లో ఒక సిలిండర్ 3 వేల రూపాయల నుంచి 3 వేల 500 రూపాయల వరకు వసూలు చేస్తున్నారనే టాక్ నడుస్తోంది. కస్టమర్లకు తెలియకుండానే వారి పేరు మీద బుక్ చేస్తూ సిస్టమ్ జనరేటేడ్ ఓటీపీ ద్వారా సిలిండర్లు మాయం చేస్తున్నారనే వాదనలు కొకొల్లలు. శ్రీరామ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయానికి వచ్చి ఎవరైనా ప్రశ్నిస్తే యాజమాన్యం పొంతన లేని సమాధానాలు చెబుతూ మభ్యపెడుతున్నారని ఆరోపిస్తున్నారు వినియోగదారులు.చదువుకున్నోళ్లు గానీ, కొద్దిపాటి అవగాహన ఉన్నవాళ్లు గానీ వచ్చి నిలదీస్తే ఏవేవో సాకులు చెప్పి పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారట.తమకు ఈ విషయం తెలియదని...సిబ్బంది పొరపాటు వల్ల అలా జరిగి ఉండొచ్చని తప్పించుకునే ధోరణిలో యాజమాన్యం ప్రవర్తించడం సిగ్గుచేటని అంటున్నారు కొందరు.ఇక ఏమీ తెలియని అమాయక వినియోగదారులకు వీళ్లు ఎలాంటి కుచ్చుటోపీ పెడుతున్నారో అర్థం చేసుకోవచ్చు.

**తిరుపతి నాయక్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు**

ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ సరఫరాకు సంబంధించి కోరుట్ల శ్రీరామ డిస్ట్రిబ్యూటర్స్‌పై అనేక ఆరోపణలు వస్తున్నాయి. నియమ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు.అక్కడెక్కడో యుద్ధం జరుగుతుంటే గ్యాస్ కొరత ఏర్పడిందని చెబుతూ...సందట్లో సడేమియాలాగా బ్లాక్ మార్కెట్‌లో సిలిండర్లు అమ్ముకోవడం మంచిది కాదు. గ్యాస్ సిలిండర్ల కారణంగా సామాన్య, మధ్యతరగతి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా పౌరసరఫరాశాఖ అధికారులు కఠినమైన చర్యలు తీసుకుని బ్లాక్‌మార్కెట్ దందా కు చరమగీతం పాడాలని కోరుతున్నా.


**అబ్దుల్ వాజిద్, ఎంఐఎం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి**

సిలిండర్ బుకింగ్,డెలివరీ విధానా ల పట్ల కోరుట్ల శ్రీరామ డిస్ట్రిబ్యూటర్స్ అనుసరిస్తున్న విధానం సరికాదు. గ్యాస్ కొరత లేదని ప్రభుత్వాలు చెబుతుంటే... ఈ ఏజెన్సీ నిర్వాహకులు మాత్రం కృత్రిమ కొరత సృష్టిస్తూ వినియోగ దారులకు చుక్కలు చూపిస్తున్నారు. సిలిండర్ కష్టాలకు చెక్ పెట్టేలా జిల్లా అధికార యంత్రాంగం చొరవ తీసుకోవాలి.బ్లాక్ మార్కెట్ దందాకు అడ్డుకట్ట వేయకుంటే రానురాను వినియోగదారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది.పౌరసరఫరాల శాఖ అధికారులకు అన్నీ తెలిసి కూడా ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదు.

## పది ఫలితాల్లో వెల్గటూర్ మండల ప్రభుత్వ పాఠశాలల హవా

**-మండల టాపర్ గా 555 మార్కులు ఎంజేపీ విద్యార్థి అక్షయ్ కుమార్**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 30 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం వెల్గటూర్,చెగ్యాం, మత్తునూర్,పైడిపల్లి, స్థంభం పల్లి జిల్లా పరిషత్, కెజిబివి బాలికలపాఠశాల, మహాత్మా జ్యోతిపూలే బాలుర గురుకుల పాఠశాలల్లో 10 వ, తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించగా,మోడల్ స్కూల్ కుమ్మరిపల్లెలో ఒక విద్యార్థి ఫెయిల్ కావడంతో 99.72శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధి కారి బోనగిరి ప్రభాకర్ తెలిపారు. మండలంలో మొత్తం 363 మంది విద్యార్థిని విద్యార్థులకు 362 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 174,బాలికలు 188ఉత్తీర్ణత పొందారు .చెగ్యాంలో ఆర్ త్రిషణ్య 532మొదటి స్థానం,518 కె సాయిచరణ్, ద్వితీయ స్థానం, మత్తునూర్ లో 525 బి సర్వేష్, 498 డి మాదవి,పైడిపల్లిలో 538 స్వేజన్ 517 దౌలత్ ఖాన్, స్థంభంపల్లిలో 503 వర్షిత,452 నిషిత,వెల్గటూర్ లో 510 ఐశ్వర్య, 507అలేఖ్య, మోడల్ స్కూల్ లో 524 అమూల్య,516 కృతిక,కెజిబి వి లో 537 మేఘన, 520 వర్షిణి, మహాత్మా జ్యోతిపూలే గురుకులలో, 555 అక్షయ్ కుమార్,535 వర్షిత్ లుప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. మొత్తానికి ఒకే ఒక విద్యార్థిని తప్ప మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంతో పలువురు అభినందించారు.




## మే 5న రిలే నిరాహార దీక్ష.. సన్నాహక సమావేశం నిర్వహణ



**చురకలు ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్,30 :** తెలంగాణ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మే 5న హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న 'రిలే నిరాహార దీక్ష'కు సంబంధించి సన్నాహక సమావేశం గురువారం నాంపల్లిలోని టీఎన్జీఓస్ జిల్లా కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి టీఎన్జీఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ జిల్లా ఇన్-ఛార్జ్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ ముజీబ్ ఆధ్వర్యంలో దీక్ష విజయవంతానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయనున్నట్లు జిల్లా చైర్మన్ ఎస్. విక్రమ్ కుమార్,కన్వీనర్ ఎం.బి. కృష్ణ యాదవ్ తెలిపారు.ప్రభుత్వం స్పందించని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. మే 5న జరిగే దీక్షలో పాల్గొనే ఉద్యోగులు కాజువల్ లీవ్ తీసుకుని పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. రెండో పీఆర్సీ అమలు పెండింగ్ బిల్లుల విడుదల సీపీఎస్ రద్దు సహా 64 డిమాండ్ల సాధనలో రాజీ ఉండదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ నుండి ఏ. శ్యామ్ సుందర్, డీటీఎఫ్ నుండి ఎం. వినోద్ కుమార్, ఎస్టీయూటీఎస్ నుండి మొహమ్మద్ ఇఫ్తేకారుద్దీన్, పీఆర్టీయూటీఎస్ నుండి వి. అశోక్, రమేష్, క్లాస్-4 ఉద్యోగుల సంఘం నుండి వి. సత్యనారాయణ, టీఎన్జీఓస్ నుండి కురాడి శ్రీనివాస్, పి. పేరయ్య, షౌకత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజక్కపల్లి గ్రామంలో "ఆడబిడ్డ గౌరవ పథకం"



**చురకలు,విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 30 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లి గ్రామంలో ఆడబిడ్డలకు గౌరవం, భరోసా, మనోధైర్యం కల్పించా లన్న లక్ష్యంతో గ్రామ సర్పంచ్ దొరిశెట్టి మల్లేశం"ఆడబిడ్డ గౌరవ పథకం"ను గురువారం ప్రారంభించారు.ఈ పథకంలో భాగంగా బోడకుంటి మౌనిక సురేందర్ దంపతులకు మొట్ట మొదటగా అందజేశారు.ఈ పథకం ద్వారా ఆడబిడ్డ తన పుట్టిన ఊరు కు గుర్తుగా మంగళహారతి,మాణిక్యాలు, ప్లేట్లు,గ్లాసులు,చీర వంటి అవసరమైన వస్తువులను అందజేయడం జరుగుతుం దని సర్పంచ్ దొరిశెట్టి మల్లేశం తెలిపారు.పెళ్లి అనంతరం ఆడపిల్ల ఒంటరి కాదని గ్రామం మొత్తం ఆమెకు అండగా ఉందని తెలియజేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. దీనివల్ల ఆడబిడ్డలకు ఆత్మవి శ్వాసం, భద్రతా భావం, సామాజిక మద్దతు పెరుగుతుందని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మర్రి పోచయ్య, పాలకవర్గ సభ్యులు,బొడ్డు రమేష్, కొల్లూరి మమత, బోడకుంటి శారద,ఎర్రోళ్ల సతీష్ పోతురాజుల ప్రశాంత్, లశెట్టి మహేష్,పతిపాక సురేష్, పోచయ్య, భూమయ్య,దొరిశెట్టి సాయి,బొడ్డు రాజు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,ఏప్రిల్ 30 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలకేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఆవరణలో మే 3 ఆదివారం సాయంత్రం నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెల్గటూర్ ఉప మండల హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ పిలుపునిచ్చింది. హిందూ ధర్మ పరిరక్షణ తో పాటు సమాజంలో హిందూ ఐక్యతను పెంపొందించడానికి ఈ హిందూ సమ్మేళన ఉత్సవాలను నిర్వహి స్తున్నట్లు,పలువురు వక్తలు ఈ కార్యక్రమంలో హిందూ సంఘటిత ప్రసంగాలు చేయనున్నట్లుతెలిపారు. దీనికి సంబందించిన కరపత్రాలను మండలంలోని పలు గ్రామాల్లో పంపిణి చేస్తూ హిందూ బంధువులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వాన కమిటీ కోరుతుంది.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బందెల రమేష్,సభ్యులు గట్ల రాజేందర్, ధర్మాజీ గంగారాం, బండారి గంగాధర్,సుద్దాల శ్రీనివాస్, భూసర్తి గంగారాం, గడ్డం సత్యనారా యణ, రేగుంట నర్సయ్య గాజుల సుమన్, పెద్దూరి శంకర్,వేముల పరమేష్, గాదాసు రాజేందర్ హనుమాన్ మాల ధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## పదో ఫలితాలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు విద్యార్థుల ప్రతిభ





**చురకలు విలేకరి,కోరుట్ల,ఏప్రిల్ 30 :** ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో కోరుట్ల పట్టణంలోని ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు విద్యార్థులు అత్యధిక మార్కులతో ప్రతిభ కనబరిచారు.కోరుట్ల పబ్లిక్ స్కూల్లో చదువుతున్న ఆదే రాజేందర్ కూతురు వైష్ణవి కి 580 మార్కులు రాగ ఆదే గంగారెడ్డి కుమారుడు ప్రభాస్‌కు 575 మార్కులతో ఒకే స్కూల్లో ప్రథమ,ద్వితీయ ర్యాంకులతో నిలిచారు.ఇద్దరి విద్యార్థుల తల్లులు ప్రభుత్వ టీచర్స్ అవ్వడం గమన్హారం.అందరికి ఆదర్శంగా పది ఫలితాలలో సత్తా చాటిన వీరిద్దరినీ పాఠశాల యాజమాన్యం,బంధువులు,తోటి మిత్రులు అభినందించారు.

# ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం




**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ , ఏప్రిల్ 30 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఏడుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం గురువారంనాడు కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కరీంనగర్ పోలీసు కమీషనరేటు కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ నుండి ఎస్సై ఏ సత్యనారాయణ,సిఎస్బి నుండి ఎస్సై డి శ్రీనివాస్,ఏఆర్ విభాగం నుండి సర్దార్ భగవాన్ సింగ్,మానకొండూరు పోలీసు స్టేషన్ నుండి ఏఎస్సై ఖాజా జమాలుద్దీన్,ఏఆర్ విభాగం నుండి ఏ ఆర్ ఎస్సై పి లక్షయ్య,కొత్తపల్లి పోలీసు స్టేషన్ నుండి ఏఎస్సై హెచ్ వెంకటరమణ,ఏఆర్ అట్టాచ్డ్ హెడ్ కానిస్టేబుల్ రంగస్వామి లు పదవీ విరమణ పొందారు.కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై,పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ,అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా,నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.అడిషనల్ డీసీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన ఏడుగురికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు.వారికి జ్ఞాపికలను అందజేసి,వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (సంక్షేమం) కిరణ్ కుమార్,కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై శ్రీ మామిడి సురేందర్ ఆర్ ఎస్సై తిరుపతి మరియు ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు



**చురకలు ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్ 30 :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డ్ పెద్దకుంటపల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.మాజీ కౌన్సిలర్ రజిత జుమ్మలాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక హోమం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో సాగింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోమంలో ఆహుతులు సమర్పించారు. పూజలు రెండు రోజుల పాటు వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు కుంకుమ పూజలతో పాటు ప్రతిష్ఠించబోయే విగ్రహాలను గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు, యువత, వృద్ధులు పాల్గొని భక్తి గీతాలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ సందర్భంగా విగ్రహ దాతలు బానోత్ మోహన శ్రీ, మోతిలాల్‌లకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్,
# ఇళ్ల స్థలాలు కేటాయించాలనీ కలెక్టర్‌కి వినతి



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఏప్రిల్, 30 :** నిర్మల్ జిల్లాలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డుల మంజూరు విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ - IJU) జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచి, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు . క్షేత్రస్థాయిలో ఎంతో కష్టపడి పనిచేస్తున్న జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు (అక్రిడేషన్లు) ఇవ్వడంలో జాప్యం చేయడం తగదన్నారు.అలాగే, సొంత ఇల్లు లేక ఆర్థిక ఇబ్బందులతో అద్దె ఇళ్లలో నివసిస్తున్న జర్నలిస్టుల కుటుంబాల కోసం ప్రత్యేకంగా ఇళ్ల స్థలాలు కేటాయించి, వారి సొంతింటి కల సాకారం చేయాలని కోరారు. విద్యారంగంలో పెరుగుతున్న భారాన్ని దృష్టిలో ఉంచుకుని,జర్నలిస్టుల పిల్లలు చదువుకునే ప్రైవేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా జిల్లా యంత్రాంగం తగిన ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ తమ విన్నపాలను సానుకూలంగా పరిశీలించి, జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తారని ఆశిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పూసల పోశెట్టి,గుమ్ముల అశోక్,జల్ద మనోజ్,కార్యదర్శులు సట్ల హనుమాన్లు, రాజేశ్వర్, డి ఎస్ మధు, వరప్రసాద్, బ్రహ్మం, గంగారం, కల్చర్ల మరియు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హనుమంతరావుకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 30 :** తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ, అభివృద్ధి శాఖ ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన మాజీ ఎంపి వి. హనుమంత రావును గురువారం టిపిసిసి నాయకులు మీర్ ఖాజీం అలీ హైద్రాబాద్లోని గాంధీభవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హనుమంతరావును శాలువాతో సన్మానించిశుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం
# మే 5న సామూహిక నిరాహార దీక్షలు



**చురకలు విలేఖరి,హుజురాబాద్, ఏప్రిల్, 30 :** 206 సంఘాలతో ఏర్పడిన టిజిఇజెఏసి విస్తృతస్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు,రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షనర్లు, కార్మికులు, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మే 5వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాలలో "సామూహిక నిరాహార దీక్ష" (1)రోజు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు,రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్వర్, కార్యదర్శి ముజహిద్ హుస్సేన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్,కార్మిక, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మన ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా చైర్మన్‌లు, కన్వీనర్లు మరియు అన్ని సంఘాల జిల్లా బాధ్యులకు ముఖ్య విజ్ఞప్తి చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో కనీసం 100 మంది నిరాహార దీక్షలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, సామూహిక నిరసన కార్యక్రమంలో కనీసం 3000మంది పాల్గొనేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని,జిల్లా కేంద్రాల్లో నిర్వహించే నిరసన కార్యక్రమానికి టెంట్,కుర్చీలు,మైక్ సిస్టమ్, మంచినీటి సదుపాయం, నిరాహార దీక్ష కోసం ప్రత్యేక వేదిక, కామన్ బ్యానర్లు తదితర ఏర్పాట్లు చేయాలని, ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలని వారు పేర్కొన్నారు. టెంట్ ప్రాంగణంలో 63 కామన్ డిమాండ్లతో పాటు క్రింది 4 ప్రధాన డిమాండ్లను ప్రధానంగా ప్రదర్శించాలని ,జూన్ 2లోపు పి ఆర్ సి అమలు చేయాలని,పెండింగ్ బిల్లులను ఒకేసారి చెల్లించాలని,హెల్త్ కార్డులను వెంటనే అమలు చేయాలని,సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలి. అలాగే 01-09-2004కు ముందు నోటిఫికేషన్ వెలువడి ప్రస్తుతం సిపిఎస్‌లో ఉన్న ఉద్యోగులను వెంటనే ఓపిఎస్‌లోకి తీసుకోవాలని,తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,పెన్షనర్లు, కార్మికులు,కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల 15,35,000 వేల మంది ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేసేందుకు నిర్వహిస్తున్న ఈ "సామూహిక నిరాహార దీక్ష" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు

**-రైతుల పక్షపాతి రేవంత్ రెడ్డి సర్కార్**

**-ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 30 :** ఎలిగేడు మండలంలోని ధుర్షనిమియాపేట, సుల్తాన్పూర్, ముప్పిరితోట, ర్యాకలదేవుపల్లి గ్రామాల్లో గురువారం రోజున సింగిల్ విండో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లపాటు రైతులు కొనుగోలు కేంద్రాలలో అష్ట కష్టాలు పడ్డారని, ఇప్పుడు అన్నదాతకు ఏ చిన్న ఇబ్బంది రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామని ఈ ప్రభుత్వంలో రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఒక్కసారి ఆలోచన చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, పెద్దపల్లి నియోజకవర్గంలో తాను సైతం రైతులకు ధాన్యానికి గింజ కటింగ్ లేకుండా చేస్తూ రైతుల కోసమే నిరంతరం పాటు పడుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరు

**-కేవలం నెల రోజుల్లోనే 860 సర్వీసులు**
**-గత ఆర్థిక సంవత్సరం మొత్తం 1752 మాత్రమే**
**జూన్ నాటికి పెండింగ్ సర్వీసులన్నీ పూర్తిచేస్తాం**
**-ఎస్.ఇ. టి. వేణు మాధవ్**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 30 : రైతులకు మెరుగైన, నాణ్యమైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరు ప్రక్రియను అత్యంత వేగవంతంగా కొనసాగిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ టి. వేణు మాధవ్ తెలిపారు.ఏప్రిల్ 1 నుండి ఇప్పటివరకు కేవలం ఒక నెల వ్యవధిలోనే 860 వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేయడం శాఖ పనితనానికి , రైతుల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 1752 సర్వీసులు మాత్రమే మంజూరు కావడం నేపథ్యంలో,ప్రస్తుత వేగం గణనీయమైన పురోగతిని సూచిస్తోందన్నారు. వ్యవసాయ సర్వీసుల మంజూరుకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, కండక్టర్లు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, పనులు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగేందుకు సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 1540 వ్యవసాయ సర్వీసులను జూన్ నెలాఖరు నాటికి పూర్తిగా మంజూరు చేసి రైతులకు అందుబాటులోకి తీసుకు వస్తామని స్పష్టం చేశారు.వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. రైతు సంక్షేమం– విద్యుత్ శాఖ ధ్యేయం అనే నిబద్ధతతో ప్రతి అర్హుడైన రైతుకు సత్వర సేవలందించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే వినియోగదారుల భద్రత, శ్రేయస్సు తమకు అత్యంత ప్రాధాన్య మని,పారదర్శకత,సమర్థతతో సేవలు అందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తా మని టి.వేణుమాధవ్ పేర్కొన్నారు.రైతు అభివృద్ధికి విద్యుత్ శాఖ ఎల్లప్పుడూ రైతు పక్షానే ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు.

# మే 1 నుండి విద్యుత్ భద్రత వారోత్సవాలు

**-విద్యుత్ ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు**
**-టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**



చురకలు ప్రతినిధి హుజూరాబాద్ ఏప్రిల్ 30 : వినియోగదారులకు విద్యుత్ వినియోగంలో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు మే1 నుండి 7వరకు వారంరోజుల పాటు టీజీ ఎన్పీడీసీఎల్ పరిధిలోని 18 సర్కిళ్లలో విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడించారు. గురువారం కరీంనగర్ సర్కిల్ హుజూరాబాద్ డివిజన్‌లోని సింగాపూర్ సబ్‌స్టేషన్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది సమక్షంలో విద్యుత్ భద్రతపై రూపొందించిన వాల్ పోస్టర్లు,కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మరమ్మతులు చేసే సమయంలో భద్రత పరికరాలు విధిగా తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వినియోగదా రులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి లైన్ల నిర్వహణా విధిగా చేపట్టాలని కోరారు. 18 సర్కిళ్లకు నియమించిన నోడల్ అధికారులు విస్తృతంగా వినియోగదారు లకు, రైతులకు విద్యుత్ భద్రతపై అ వగాహన కల్పించాలని అన్నారు. ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో పర్యటించి, సమావేశాలు నిర్వహించి విద్యుత్ భద్రత పై పూర్తిస్థాయి అవగాహన కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.విద్యుత్ ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకురావడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని తెలిపారు.విద్యుత్ వినియోగంలో నిర్లక్ష్యం,అజాగ్రత్త,అలసత్వం కారణంగా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, స్వీయ నియంత్రణ ముఖ్యమని అన్నారు. విద్యుత్ ప్రమాదాలకు గల ప్రధాన కారణాలను వివరించారు.నిర్లక్ష్యంగా విద్యుత్ పరికరాల వినియోగం,పాడైన నాసిరకం,అతుకుల వైర్ల వినియోగం, ఎర్తింగ్ లేకపోవడం,తడిసిన చేతులతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవడం వలన ప్రమాదాలు జరుగుతాయని అన్నారు.తెగి పడిన విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని, తెగిన తీగల విషయమై వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చి అధికారులను అప్రమత్తం చేయాలని, తడి చేతులతో స్విచ్‌లు,పరికరాలు ఆపరేట్ చేయరాదని గృహాల్లో, వ్యవసాయ క్షేత్రాల్లో సరైన ఎర్తింగ్ వ్యవస్థ ఉండాలని, మీటర్లు, సర్వీస్ వైర్లు, స్విచ్‌బోర్డులు సకాలంలో తనిఖీ చేయించుకోవాలని కోరారు. చిన్నపిల్లలను విద్యుత్ పరికరాల నుంచి దూరంగా ఉంచాలని,రైతులు మోటార్లు, పంప్‌సెట్లు వాడేటప్పుడు భద్రతా ప్రమా ణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.మోటార్ స్టార్టర్ల వద్ద ఇన్సులేషన్ సరిగా ఉండాలని, తడి నేలపై నిలబడి స్విచ్ ఆన్ ఆఫ్ చేయరాదని,విద్యుత్ లైన్లకు సమీపంలో నీటి పైపులు,లోహ పరికరాలు ఉపయోగించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయడం విద్యుత్‌శాఖ సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్రమాదకర లైన్లు, వంగిన విద్యుత్ స్తంభాలు,పాత వైర్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయాల న్నారు. వినియోగదారులకు నిరంతరా యంగా,సురక్షితంగా విద్యుత్ సరఫరా చేయడం కోసం చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. "విద్యుత్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, ప్రజలు జాగ్రత్తలు పాటించి, ఎలాంటి ప్రమాద సూచనలు గమనించిన వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలి" అని తెలిపారు. 24/7 పనిచేసే 1912 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో కరీంనగర్ ఎస్ ఈ ఆర్ రవీందర్,డి.ఈలు లక్ష్మారెడ్డి, చంద్ర మౌళి,అనిల్ కుమార్,ఏ.డి.ఈ శ్రీనివాస్ ,ప్రశాంత,ఏ.ఈ రమేష్,ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# జమదగ్ని, కొండ గణేష్‌లకు ఘన సన్మానం



చురకలు ప్రతినిధి హుజూరాబాద్ ఏప్రిల్ 30 : హుజూరాబాద్ మున్సి పాలిటీ పరిధిలోని 15వ వార్డులో విశ్రాంత ఎం ఈ వో గొట్టె జమదగ్ని స్థానిక మున్సిపల్ కోఆప్షన్ మెంబర్గా ఎన్నికైన సందర్భంగా వార్డు ప్రజలు, ఉద్యోగ సంఘాల నేతలు ప్రతినిధులు గురువారం ఘనంగా సన్మానించారు. జమదగ్నితోపాటు 15వవార్డు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నేత వెనుకేపల్లి మాజీ సర్పంచ్ కొండా గణేష్ ను కూడా సన్మానించారు. ఈ సమావేశానికి సైదాపూర్ మండలం వెనికేపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నేత కొండ గణేష్ అధ్యక్షత వహించగా 15వ వార్డుకు సంబంధించి టీచర్స్ ఎంప్లాయిస్,ఆర్టీసీ ఎంప్లాయిస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గణేష్ మాట్లాడుతూ..జమదగ్ని విద్యావంతుడని ,వార్డును అభివృద్ధి చేస్తారని నమ్మకం ఉందని అన్నారు.ఒక విశ్రాంత ఉద్యోగి కి కాంగ్రెస్ నేత ప్రణవ్ అవకాశం కల్పించారని అన్నారు.వార్డు అభివృద్ధికి కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ మునిసిపల్ చైర్ పర్సన్ ఆర్ సుపాసిని, కౌన్సిలర్ల సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మార్త రవీందర్,ఆలేటి లక్ష్మణ్, చెల్లెల మల్లారెడ్డి,పోరెడ్డి సమ్మిరెడ్డి,ఆడెపు రవీందర్,పోలు రాజయ్య,నాగిరెడ్డి శ్రీనివాసరావు, ఒరుగంటి రాజు రెడ్డి,గడిపె సహోధర్, ముత్తిరెడ్డి జైపాల్ రెడ్డి,అరిగెల శ్రీనివాస్, కాసర్ల అనిల్,వడ్లకొండ కిరణ్ కుమార్, కె సుధాకర్, సబ్బని సదానందం, ఎడ్ల లింగారెడ్డి, దొమ్మాటి సుధాకర్, ఆర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వానం

**-మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన ప్రజా ప్రతినిధులు నాయకులు**





చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 30 : ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ జోడాంజనేయస్వామి దేవాలయాలలో మే 7,8,9 తేదీలలో జరిగే శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి స్థిర ప్రతిష్ఠ మహోత్సవానికి తప్పక రావాలని రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడు కు ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులుఆది శ్రీనివాస్‌కు దుమాల ప్రజాప్రతినిధులు నాయకులు గురువారం స్వయంగా కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో దుమాల సర్పంచ్ సోమారపు శరవింద ఏఎంసి చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య డైరెక్టర్ మేండే శ్రీనివాస్ యాదవ్ ఉప సర్పంచ్ ఇసాక్ దేవాలయం కమిటీ చైర్మన్ ఉల్లి బాలయ్య యాదవ్ మాజీ సర్పంచ్ కదిరె రజిత శ్రీనివాస్‌గౌడ్ మాజీ ఏఎంసి చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అందె సతీష్ మాజీ ఎంపీటీసీలు బాలకిషన్‌గౌడు శంకరయ్య గుర్రపు మహేష్ ఆర్ఎంపి వైద్యులు చెట్టుకూరి బాలయ్యగౌడ్ మొగుళ్ళ మధు పాత పెల్లి మహేష్ వెంకటేష్ బాబులు ఆంజనేయులు రవి అంజయ్య తదితరులు కలిసి వారికి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## చిన్నారి వైద్య ఖర్చుకు రూ.1.20 లక్షల ఆర్థిక సహాయం





చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 30 : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాం నగర్ లో నివాసం ఉంటున్న చిన్నారి రేవెల్లి భాను శ్రీ(6) వైద్య ఖర్చుకు రూ1.20 లక్షల ఆర్థిక సహాయం దాతల సహకారంతో అందించారు. చిన్నారిపై ఏప్రిల్ 22వ తేదీన గోడ కూలడంతో ఒక కాలు కింది భాగం నుజ్జునుజ్జు అయింది. దీంతో కరీంనగర్ లోని హంస ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ వీరారావు, వార్డు సభ్యులు అల్లి రమేష్ ,బత్తిని ప్రశాంత్, పున్నం మనితేజాలు కలిసి ఈ పాప పరిస్థితిని వివరిస్తూ సోషల్ మీడియాలో భారీ ప్రచారం నిర్వహించారు. దీంతో స్పందించిన దాతలు తమకు తోచిన విధంగా గూగుల్, పే ఫోన్ పే ద్వారా అందించారు. హంస ప్రైవేట్ ఆసుపత్రి వైద్యురాలు అవని భరద్వాజ్ ఆధ్వర్యంలో ఈ చికిత్స సక్సెస్ అయ్యింది.దీంతో గురువారం కరీంనగర్‌కు వెళ్లి సర్పంచ్,వార్డు సభ్యులు పరామర్శించారు. దాతల సహకారంతో వచ్చిన విరాళాల డబ్బులను ఈ అమ్మాయి చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చెల్లించడము,కొద్ది రూపాయలు వారి ఖర్చులకు ఇవ్వడం జరిగింది. మరో వారం రోజుల తర్వాత కాలుకు ఇంకో ఆపరేషన్ ఉండగా రాంనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారపల్లి ఈశ్వరి,గతంలో ఇక్కడ పనిచేసే గోదావరిఖనిలో ఉంటున్న మరో ప్రధానోపాధ్యా యురాలు మోత్కూరి సుభాషినిలు మరో వారంలో జరగనున్న కాలు ఆపరేషన్ కు నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా సెంటినరీ కాలనీ నివాసం ఉంటున్న బోరు బావుల వేయించే మోటం రమేష్ ఈ అమ్మాయి చికిత్స కొరకు కోఆర్డినేషన్ చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో హంస ప్రైవేట్ వైద్యశాల మేనేజ్మెంట్ సూదగోని రాజేష్ కుమార్, స్థానికులు కొండా శంకర్, మేడకొండ రవి అమ్మాయి నానమ్మ రేవెల్లి సారమ్మ, తల్లి రేవెల్లె స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక నిరాహార దీక్షలను విజయవంతం చేయాలి

## -పిఆర్టియూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 30 :** 206 సంఘాలతో ఏర్పడిన టీజీఈజేఏసీ విస్తృత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు, రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మే 5వ తేదీన జిల్లా కేంద్రంలో సామూహిక నిరాహార దీక్ష (1) రోజు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిఆర్టియూ టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు అన్నారు. జగిత్యాల్ అర్బన్ మండల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గోపాలరావు పేట్ లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు బండపల్లి పవన్ కుమార్ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ రెండు లోపు పిఆర్సి అమలు చేయాలి పెండింగ్ బిల్లు ఒకేసారి చెల్లించాలని, హెల్త్ కార్డులను వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, కోరుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు దాదాపు పదిహేను లక్షల మంది ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేసేందుకు నిర్వహిస్తున్న ఈ సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం బండ పెల్లి పవన్ కుమార్ సేవలను కొనియాడి, పవన్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి చంద్రకళ గ్రామ సర్పంచ్ దావ తిరుపతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ భారతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సత్యరాజ్ ,వెంకటరమణ పెన్షనర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిచాల రవీందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో మహిళలకు 50శాతం వాటా సాధించి తీరుతాం

## -డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 30 :** రాజకీయ రంగంలో మహిళలకు సముచిత స్థానం కల్పించడమే ధ్యేయంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ తెలంగాణ శక్తి అభియాన్ ఉద్యమానికి గురువారం శ్రీకారం చుట్టిందని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య అన్నారు. ఈ సందర్భంగా నందయ్య మాట్లాడుతూ,మహిళల భాగస్వామ్యం లేని ప్రజాస్వామ్యం అసంపూర్ణమన్నారు. ఇన్నాళ్లూ రాజకీయ పార్టీలు మహిళలను కేవలం ఓటు బ్యాంకుగానే చూశాయని, కానీ కాంగ్రెస్ పార్టీ ఇకపై వారిని నిర్ణయాధికారం కలిగిన నాయకులుగా తీర్చిదిద్దు తుందన్నారు. అందుకే చట్టసభల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ సాధించడమే శక్తి అభియాన్ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఇది కేవలం నినాదం కాదని,కార్యాచరణతో ముందుకు వెళ్తామని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని చైతన్యవంతులైన మహిళలు, యువతులు ఈ చారిత్రక ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్నవారు,సామాజిక మార్పు కోరుకునే ఆడబిడ్డలు ముందుకు రావాలని నందయ్య కోరారు. జగిత్యాల జిల్లా లోని ప్రతి డివిజన్,ప్రతి బస్తీ నుంచి మహిళా గొంతుక వినిపించాలని సూచించారు. రాబోయే రోజుల్లో జగి త్యాల నుంచే మహిళా నాయకత్వానికి దిక్సూచి చూపిస్తాం అని అన్నారు. శక్తి అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ కృష్ణవేణి, సీనియర్ నేత సి.ఎస్.శివలాల్ నేతికర్‌లు పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో చేరాలనుకునే మహిళలు,యువతులు కింది సంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకో వచ్చుని కృష్ణవేణి 83677 37373, సి.ఎస్.శివలాల్ నేతికర్ 99664 82554,అలాగే వెబ్సైట్లో కూడా నేరుగా నమోదు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## మహిళల భద్రతపై
# భరోసా, షీటీంల అవగాహన




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 30 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు షీ టీం,భరోసా టీం సంయుక్తంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని వివిధ కాలనీలలో అవగాహన సదస్సు లు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సిబ్బంది మహిళలు, పిల్లలు వేధింపులకు గురైనప్పుడు వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు. మహిళా హక్కులు,భద్రతకు సంబంధించిన చట్టాలు, పోక్సో చట్టంపై వివరించారు. లింగ సమానత్వం ప్రాముఖ్యతను తెలియజేసి, సమాజంలో ప్రతి ఒక్కరిని గౌరవంగా చూడాలని సూచించారు. సైబర్ నేరాలు పెరుగు తున్న నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 నంబర్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. అలాగే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ వినియోగం, మద్యపానం, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

## జిల్లాలో పలువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,ఏప్రిల్ 30 :** జగిత్యాల జిల్లాలోని జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న హెచ్ఎం.స్పందనను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాల మున్సిపల్ కమిషనర్ కె.సత్య ప్రణవ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్గా డిప్యూటేషన్ పై డి.శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## హనియను సన్మానించిన పాషా



**చురకలు ప్రతినిధి కోరుట్ల,ఏప్రిల్,30 :** రెండు రోజుల క్రితం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 550 మార్కులు సాధించిన పట్టణానికి చెందిన వివేకానంద హైస్కూల్ విద్యార్థిని, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ కూతురు హనియ హోరిన్‌ను కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతిభను కొనియాడుతూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముజీబ్, రహిమోద్దీన్, షారు, మజార్, అనస్, అబూజర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థిని వైద్యం కోసం రూ.1.20 లక్షలు సాయం



**చురకలు విలేకరి,ధర్మపురి,ఏప్రిల్ 30 :** అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఓనిరుపేద విద్యార్థినికి వైద్యం కోసం ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.20 లక్షలు విరాళాలు అందించారు. ధర్మపురి మండలం, తుమ్మెనాల గ్రామానికి చెందిన లింగమల్ల లక్ష్మణ్, సుమిత్ర దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉండగా చిన్న కూతురు శ్రీహిత ప్రభుత్వ మెడల్ కాలేజ్‌లో ఇంటర్ చదువుతుంది. గత 5నెలల క్రితం అనారోగ్యానికి గురైంది. తండ్రి లక్ష్మణ్ గ్రామ పంచాయతీలో వాటర్ సప్లయర్ గా కాంట్రాక్ట్ ఉద్యోగం చేస్తూ,చిరు వేతనంతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కూతురు వైద్యం కోసం తండ్రి లక్ష్మణ్ అప్పులు చేసి 3లక్షలు ఖర్చు చేశాడు. ఇంకా కొన్ని నెలలు వైద్యం అందించాల్సి ఉండగా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ధర్మపురి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ ఏప్రిల్ 3న ఫేస్ బుక్ పోస్ట్ చేసి సాయం వైద్యంకోసం సాయం అందించాలని కోరాడు. ఎన్నారైలు స్పందించి రూ. 1.20లక్షలు లక్ష్మణ్ బ్యాంకుఖాతాకు పంపించారు. అట్టి విరాళాల నుండి ప్రస్తుత వైద్య ఖర్చులకు కొంత మొత్తాన్ని ధర్మపురి ఎస్బిఐ బ్యాంక్ అధికారులతో లక్ష్మణ్ దంపతులకు రమేష్ పంపిణీ చేయించాడు.

## ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం



**చురకలు విలేకరి,మల్లాపూర్, ఏప్రిల్ 30 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశాన్ని రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంపతి శంకరమ్మ, ఉప సర్పంచ్ బాల్సని ప్రణయ్ గౌడ్, వేంపేట్ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్,వార్డు సభ్యులు ఇట్టెడి శంకర్, పాశం నవ్య, పబ్బతి రాజేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎల్లాల రాజేష్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి రాజారెడ్డి,బక్కురి చింతామణి, కొత్తపల్లి రాజేందర్, గడ్డం లింగారెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్‌కు ఆత్మీయ వీడ్కోలు



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,ఏప్రిల్ 30 :** పోలీస్ శాఖలో గత 34 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ప్రస్తుతం గొల్లపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ అశోక్ రావు ను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖ లో విధులు నిర్వహించి సేవలు మరువమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# హైమాస్ లైట్స్ రావటం లేదని డివైడర్‌ను తొలగించిన సర్పంచ్

**-ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్ని బాబులు కూల్చివేసిన డివైడర్ను పరిశీలించారు**

**-డివైడర్‌ను చెట్లను మట్టిని తొలగించడం పట్ల గ్రామస్తుల ఆగ్రహం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 30 :** ఎల్లారెడ్డిపేట పాత బస్టాండు నుండి ఎల్లారెడ్డిపేట గ్రామ శివారు వరకు (నారాయణపురం శివారు వరకు) లక్షలాది రూపాయలు ఖర్చు చేసి డివైడర్ను నిర్మించారు.డివైడర్ మధ్యలో చెట్లను నాటారు,స్వీట్ లైట్స్ ఏర్పాటు చేసి రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి అబ్బా ఎల్లారెడ్డిపేట అని అనిపించారు.పాత బస్టాండ్ లోని నెహ్రూ విగ్రహం ఎదుట ఉన్న హైమాస్ లైట్స్ కొంతకాలం నుండి రావడం లేదు,వైరింగు ధ్వంసం అయ్యి కరెంట్ షాక్ వస్తుందని పేరుతో నూతన సర్పంచ్ ఎలగందుల నరసింహులు లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన డివైడర్ను అందులో పెరిగిన చెట్లను మట్టిని జెసిపి పెట్టి ట్రాక్టర్లతో తొలగించి వేశారు,వైరు కాలిపోతే వైరును తొలగించి కొత్త వైరును ఉపయోగించి విద్యుత్ దీపాలను వెలిగించాలి కాని ఏకంగా డివైడర్లను మట్టిని చెట్లను తొలగించడం పట్ల గ్రామస్తులు మండిపడుతున్నారు, పాలక వర్గం పనికిరాని చెట్లను తొలగించేది పోయి లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన డివైడర్ను తొలగించడం పట్ల సంబంధిత అధికారులకు గ్రామస్తులు చెరవాణిలో ఫిర్యాదులు చేశారు. ఈ విషయంపై జిల్లా బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య ఎల్లారెడ్డిపేట మాజీ సింగల్ విండో అధ్యక్షులు గుండా రపు కిష్టారెడ్డి ఎల్లారెడ్డిపేట పాలకవర్గంపై ఆగ్రహం వ్యక్తం చేరగా వెంటనే సర్పంచ్ ఎలగందుల నరసింహులు పనులను ఆపివేశారు, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాలెడ్డి గంట బుచ్చాగౌడ్‌లు కూల్చివేసిన డివైడర్ను పరిశీలించారు, కూల్చివేసిన ఘటనపై ఎంపీడీవో సత్తయ్యతో ఫోన్లో ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి ఫట్టణ అధ్యక్షులు చెన్ని బాబులు మాట్లాడారు.



# ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 30 :** గోదావరిఖని 5 ఇంక్లైన్ లో నివాసం ఉంటూ ఆటో నడుపుకొని కుటుంబాని పోషించుకుంటున్న ఆటో డ్రైవర్ కుమార్తె పెళ్లి గురువారం నిశ్చయం కాగా బుధవారం రాత్రి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ (మెడికల్ అసోసియేషన్ ) సహకారంతో పెళ్లి కూతురు కుటుంబ సభ్యులకు మెడికల్ అసోసియేషన్ సభ్యుల చేతుల మీదుగా కూలర్ అందించడం జరిగింది.ఈ కార్యక్ర మానికి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ డాక్టర్ కె. రాజేందర్ హాజరై మాట్లాడారు.గోదావరిఖని మెడికల్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ ఆడపిల్ల పెళ్లికి సహాయం కోరగానే తమ వంతు సహాయంగా కూలర్ అందించడం జరిగిందని తెలిపారు.సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ముందు ముందు తమ సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగు తుందని తెలిపారు.అనంతరం వి.ఎస్.ఎస్.ఎస్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. ఆడబిడ్డ పెళ్లికి సహాయం కోరగానే స్పందించి గోదావరిఖని మెడికల్ అసోసియేషన్ సభ్యులు సహకారంతో ఆర్థిక సహాయం అందించినందుకు వారందరికీ తమ సంస్థ ద్వారా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని సురభి శ్రీధర్ తెలిపారు.తమ సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమం లో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని.తాము చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయ సహకార అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని శ్రీధర్ అన్నారు. ఈకార్యక్రమంలో మెడికల్ అసోసియే షన్ సభ్యులు పి.సతీష్,పి. శ్రీనివాస్, ఎన్.కరుణాకర్ రెడ్డి,డి.విష్ణు మూర్తి, బి.రాజేందర్,ఇ.సురేందర్,కె. వెంకన్న, జె.చారి,ఎ.రాజశేఖర్, బి.జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో

# విఫలమైన గ్రామ అధికార యంత్రాంగం

**-రాష్ట్ర యూత్ లీగల్ జనరల్ సెక్రెటరీ మారుపాక హరీష్**

**-ఎంపీడీవో సత్తయ్యకు ఫిర్యాదు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 30 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో గ్రామ అధికారిక యంత్రాంగం విఫలమైందని, ఆర్కే "ప్రొటక్షన్ ఆఫ్ లీగల్ అండ్ హ్యూమన్ రైట్స్" అసోసియేషన్ ఆల్ ఓవర్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర యూత్ జనరల్ సెక్రెటరీ మారుపాక హరీష్ అన్నారు.గురువారం ఎల్లారెడ్డిపేట ఎంపిడిఓ సత్తయ్యకు ఫిర్యాదు చేసారు అధికార దుర్వినియో గానికి పాల్పడకుండా, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను ఇప్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు.అర్హులైన, ఇల్లు లేని పేదకుటుంబాలకు ఇళ్లను మంజూరు చేయకుండా, గ్రామ పంచాయతీ సెక్రటరీ ఏ ప్రాతిపదికన ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేశారని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా ఇంతకుముందు మంజూరు అయిన 38 ఇండ్లు గ్రామంలో ఎవరెవరికి ఇచ్చారు, ఏ ప్రాతిపదికన వారిని సెలెక్ట్ చేశారని గ్రామ సెక్రెటరీ సంతోష్ ను అడిగి, మాకు 38 మంజూరైన ఇండ్ల లిస్ట్ ని ఇవ్వమని అడుగుతే గత మూడు రోజుల నుండి లిస్టును ఇవ్వలేదని మంజూరి లిస్టులో ఉన్నవాళ్లకు ఇండ్లు మంజూరు కావడానికి గల కారణాలు, అర్హులైన పేద కుటుంబాలకు మంజూరి కాకపోవడానికి గల కారణాలు మాకు తెలియాలి అని ప్రశ్నిస్తే, ప్రతిస్పందించ లేని దుస్థితిలో గ్రామసెక్రెటరీ ఉన్నాడని పంచాయతీ కార్యదర్శి తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈసారైనా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను ఇప్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో భీమ్ యూత్ వైస్ ప్రెసిడెంట్ తెడ్డు నరేష్, చీఫ్ సెక్రటరీ మిడిదొడ్డి అనిల్, సెక్రటరీ మారుపాక అజయ్, కోశాధికారి మారుపాక ప్రవీణ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి శిల్పులు కానీ...

# హక్కులలో వెనుకబడిన వారు



ప్రతి సంవత్సరం మే 1న ప్రపంచవ్యాప్తంగా "కార్మిక దినోత్సవం"ను జరుపు కుంటారు. ఈ రోజు కార్మికుల శ్రమ, త్యాగాలు మరియు వారి హక్కులను వెలుగులోకి తేవడానికి ఉద్దేశించబడింది. అయితే వాస్తవంలో కార్మికుల హక్కుల గురించి మాట్లాడే సమయంలో చాలా మంది తమ స్వార్థ ప్రయోజనాలను ముందుకు పెట్టి న్యాయం చేయడంలో వెనుకబడుతారు అనే చేదు నిజం ఉంది।

నేడు మనం చూస్తున్న అభివృద్ధి---ఎత్తైన భవనాలు, ఆధునిక రహదారులు, పరిశ్రమలు లేదా సాంకేతిక పురోగతి---ఇవన్నీ కార్మికుల చెమట, కష్టం ఫలితమే. ఫ్యాక్టరీల ఉత్పత్తి అయినా, కంపెనీల విజయాలైనా, ప్రతి చోట కార్మికుల కృషి ప్రధాన పాత్ర పోషిస్తుంది. కానీ విచారకరమైన విషయం ఏమిటంటే, ఈ అభివృద్ధికి పునాది వేసిన కార్మికులే తమ ప్రాథమిక అవసరాలకు కూడా దూరంగా ఉంటున్నారు।

ఇస్లాం కార్మికులకు గౌరవాన్ని మాత్రమే కాదు, వారి హక్కులను కూడా స్పష్టంగా నిర్ధేశించింది. ప్రవక్త ముహమ్మద్ కార్మికులను "సోదరులు"గా సంబోధిస్తూ, వారితో మంచి ప్రవర్తన చేయాలని ఉపదేశించారు. ఒక హదీస్‌లో "కార్మికుడి చెమట ఎండకముందే అతని కూలీ ఇవ్వాలి" అని చెప్పబడింది, ఇది సమయానికి వేతనం చెల్లించే ప్రాముఖ్యతను తెలియజేస్తుంది।

**ఇస్లామిక్ బోధనల ప్రకారం కార్మికుల ముఖ్య హక్కులు ఇవి:**

మొదట, కూలీని సమయానికి మరియు పూర్తిగా చెల్లించాలి, తద్వారా దోపిడీ జరగకుండా ఉంటుంది।

రెండవది, పని ప్రకారం సరైన వేతనం నిర్ణయించాలి; తక్కువ కూలీ ఇవ్వడం అన్యాయం।

మూడవది, కార్మికుడి సామర్థ్యానికి మించి పని వేయకూడదు।

నాలుగవది, గౌరవంతో మరియు మంచి ప్రవర్తనతో వ్యవహరించాలి।

ఐదవది, పని ప్రారంభానికి ముందు కూలీ మరియు నిబంధనలను స్పష్టంగా నిర్ణయించాలి।

ఇస్లాం హక్కుల గురించి మాత్రమే కాకుండా నైతిక బాధ్యతలను కూడా గుర్తుచేస్తుంది. మరో హదీస్ ప్రకారం, కార్మికునితో పూర్తిగా పని చేయించుకుని అతనికి కూలీ ఇవ్వని వ్యక్తి న్యాయదినాన కఠినంగా ప్రశ్నించబడతాడు. ఇది కార్మికుల హక్కుల ప్రాముఖ్యతను స్పష్టం చేస్తుంది।

నేటి ప్రపంచంలో కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు---తక్కువ వేతనాలు, బలవంతపు శ్రమ, బాల కార్మికత్వం మరియు ప్రాథమిక హక్కుల లేమి. ప్రపంచ స్థాయిలో ఇది ఒక తీవ్రమైన సమస్యగా మారింది. చాలా మంది కార్మికులు యూనియన్లు ఏర్పాటు చేసుకోవడం, ఆరోగ్య సదుపాయాలు పొందడం మరియు సురక్షితమైన పని వాతావరణం పొందడంలో వెనుకబడి ఉన్నారు. ఇది మన మనస్సాక్షికి ప్రశ్నగా నిలుస్తుంది।

మరొక విషాదకరమైన విషయం ఏమిటంటే, కార్మికుల కష్టంతో పరిశ్రమల యజమానులు అపారమైన సంపద సంపాదిస్తారు, కానీ కార్మికులు మాత్రం పేదరికంలోనే జీవించాల్సి వస్తుంది. న్యాయం ఏమిటంటే, ఒక వ్యాపారాన్ని అభివృద్ధి చేసిన కార్మికుల హక్కులను పూర్తిగా కాపాడాలి।

కార్మిక దినోత్సవం మనకు ఒక సందేశం ఇస్తుంది: ఇది కేవలం ఒక రోజు ఉత్సవంగా కాకుండా, కార్మికుల హక్కులను నిజంగా అమలు చేసే దిశగా అడుగులు వేయాలి. ఇస్లాం సూచించిన సమతుల్యమైన మరియు న్యాయమైన విధానం అమలు చేస్తే సమాజంలో శాంతి, సమానత్వం మరియు అభివృద్ధి సాధ్యమవుతుంది।

చివరగా చెప్పాల్సిన విషయం ఏమిటంటే, కార్మికులు కేవలం ఒక వర్గం కాదు---వారు సమాజానికి వెన్నెముక. వారి గౌరవం, వారి హక్కుల రక్షణ మరియు వారితో న్యాయం చేయడం ఒక సుసంస్కృత సమాజానికి గుర్తు. నిజమైన అభివృద్ధి కోరుకుంటే, కార్మికులకు వారి హక్కులను ఇవ్వాల్సిందే---అదే మన సమిష్టి విజయానికి మార్గం।

**నేడు మేడే (ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వ్యాసం)**

**వ్యాసకర్త**
**ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్**
**ఉపాధ్యక్షుడు జమియతుల్ ఉలేమా ఉమ్మడి కరీంనగర్ జిల్లా**

